
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం 06 సెప్టెంబర్ 2024



## ఖమ్మం బాధితులకు హరీష్ రావు

# సరుకుల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి:**

సిద్దిపేట లోని క్యాంపు కార్యాలయం వద్ద ఖమ్మం వరద బాధితులకు సరకులు పంపే వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ ఖమ్మం మహబూబాబాద్ లో వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది. సిద్దిపేట నుండి ఉడుత భక్తిగా సహాయం చేస్తున్నాం. మానవ సేవయే మాధవ సేవ అని అందురూ ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం చేయాలి. సహాయం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలనా కాదు రాక్షస పాలన నడుస్తుంది. ముందుగా ప్రభుత్వం మేలుకుంటే మరింత ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉండే దన్నారు. బి ఆర్ ఎస్ ఎంఎల్ఏ లు ఎంపీ లు ఎంఎల్ సి ల నెల వేతనం వరద బాధితులకు అందిస్తున్నాం అని తెలిపారు. మా తరహాలో బీజేపీ మిగతా పార్టీల నాయకులు సహాయం చేయడానికి ముందుకు రావాలి ఆయన కోరారు. మేము వరద సహాయం చేయడానికి ఖమ్మం వెళ్తే మాపై దాడి చేసి కేసులు నమోదు చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు. అక్కడి ప్రజలు - మిగతా3లో

# ప్రభుత్వ సాయంతో పాటు మా సాయం



**శుక్రవారం సాయంత్రానికల్లా బాధితుల అకౌంట్లలోకి రూ. 10వేలు**

**ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి**

**ద్విచక్రవాహనం పై తిరుగుతూ వరద సహాయక చర్యలు పరిశీలన**

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గంలోని వరద ముంపు బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు పొంగులేటి స్వరాజ్యం - రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరుపున తమ వంతు సాయం కూడా అందించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, జలగం నగర్, పెద్దతండా, కె.బి.ఆర్ నగర్, అభయటౌన్ షిప్, దానవాయిగూడెం, రామన్నపేట తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న వరద సహాయక చర్యలను ద్విచక్రవాహనం పై - మిగతా3లో



# నీట మునిగిన పంటలను పరిశీలించిన మంత్రి తుమ్మల

**నష్టపోయిన పత్తి రైతులను ఓదార్చన తుమ్మల**

**నీటిలో ఎన్ని రోజులు ఉన్న వరి పంటకు ఏమీ కాదు, నేను రైతునే నేను పండిస్తున్న అన్న తుమ్మల**

**మీనవోలు గ్రామంలో పంట పొలాలు మునిగి సముద్రాన్ని తలపిస్తున్నాయని ప్రజాజ్యోతిలో వచ్చిన కథనం లో ఫోటోలో వచ్చిన పొలాలను పరిశీలించారు**

**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి :**

మండలంలో వరద ముప్పుకి గురైన పంట పొలాలను పరిశీలించిన తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. వరద ముప్పుకు గురైన పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను ఓదార్చారు. మీనవోలు గ్రామంలో పంట పొలాలు మునిగి సముద్రాన్ని తలపిస్తున్నాయని ప్రజాజ్యోతిలో వచ్చిన కథనం లో ఫోటోలో వచ్చిన పొలాలను పరిశీలించారు. మీనవోలు గ్రామంలో పసుపులేటి కృష్ణ పత్తి పొలం నాలుగు ఎకరాలు పూర్తిగా నీట మునిగింది, పెద్ద గోపవరం ఎస్కే బాబు, గరిగంటి గోపి ప్రసాద్ పత్తి రైతులతో మంత్రి తుమ్మల మాట్లాడి వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టపరిహారం పరిశీలించి వెంటనే నష్ట పరిహారం అందేలా చూస్తానని తెలిపారు. ఎంత పంట నష్టం జరిగిందో మునిగిపోయిన పంటలను పరిశీలించి వారం రోజుల్లో తెలపాలని వ్యవసాయ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ , నల్లమల్ల వెంకటేశ్వరావు, ఖమ్మం జిల్లా డి ఏ ఓ పుల్లయ్య, ఏ డి ఓ విజయ్ చంద్ర, ఎర్రుపాలెం ఏవో రాధా, ఏ ఈ ఓ ప్రసన్న , మండల తాసిల్దార్ మన్నె ఉషా శారద, ఎంపీడీవో సురేంద్ర, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండ నరసింహ రావు, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగిరెడ్డి , మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కీర్తన రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...మట్టా.

సత్తుపల్లి సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి.: పట్టణంలోని ఎన్ వి ఆర్ కాంప్లెక్స్ దగ్గర కీర్తన రక్త పరీక్షా కేంద్రం ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా ఏదో ఒక రూపంలో, మానవ జీవితాన్ని ముందుకు సాగనివ్వటం అలవర్చుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల పైనే ఆధారపడకుండా స్వచ్ఛందంగా జీవించేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయని, వాటిలో సరైనది ఎంచుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చన్నారు. ఈ రోజులలో ఉపాధి కోసం చాలా సదుపాయాలు ఉన్నాయని, మంచిని ఉపయోగించుకొని యువత భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. అనంతరం రక్త పరీక్ష కేంద్రం యజమాని సూర్య ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మట్టా




చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ, కాకాని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వరద బాధితుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం.

## సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.

ముదిగొండ సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలం అయింది అని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు విమర్శించారు. గురువారం మండల కేంద్రమైనా ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో జరిగిన సీపీఎం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు వాతావరణ శాఖ ముందస్తుగానే వర్ష ప్రభావిత ప్రాంతాలను గుర్తించి హెచ్చరికలు జారీ చేసిన, తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. బాధితులను ఆదుకోవడం వదిలేసి ప్రభుత్వం ప్రతిపక్షం గొంతు నొక్కుతూ, ఒకరిని ఒకరు విమర్శించుకుంటు సమస్యను పక్క దారి పట్టిస్తున్నారని అన్నారు. బాధిత కుటుంబాలకు లక్ష రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ నెల 11 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి కందుల భాస్కర్ రావు అధ్యక్షత




వహించారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు బండి పద్మ, వాసిరెడ్డి వర ప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మండల నాయకులు టీయస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, ఇరుకు నాగేశ్వరరావు, మందారపు వెంకయ్య, మందరాపు పద్మావతి, మంకెన దామోదర్, రాయల శ్రీనివాసరావు, కొల్లేటి ఉపేందర్, అరుణ, పయ్యావుల ప్రభావతి, మేడా నారాయణ, బట్టు రాజు, మెట్టేల సతీష్, చెట్టుబోయిన వెంకటేశ్వర్లు, పూరిమెట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కారేపల్లి సంత బహిరంగ వేలం.



కారేపల్లి, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి : సింగరేణి మండల కేంద్రం కారేపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం (సంత) ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సంతను నేడు శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు గురువారం దేవదాయ శాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కారేపల్లి సంతలో పశువులు, మేకలు, గొర్రెలు, తాజా పానీయములు, ఇతర దుకాణాల కొనుగోలు అమ్మకందారుల వద్ద రుసుములు వసూలు చేసుకొనుటకు లైసెన్స్ హక్కులు పొందుటకు నేడు ఆలయ ఆవరణలో దేవదాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ హక్కులను సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం ద్వారా అందజేయబడుతుందన్నారు.ఈ వేలంలో పాల్గొనదలచిన ఉదయం 10 గంటల 30 నిమిషాల వరకు పొందిన షెడ్యూల్ లను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈవేలం హక్కులు ఒక సంవత్సర కాలపరిమితి (06-09-2024 నుండి 05-09-2025) వరకు ఉంటాయన్నారు.ఇతర వివరాలకు ఆలయం వద్ద సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం.




సత్తుపల్లి సెప్టెంబర్5 (ప్రజా జ్యోతి.: ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి బస్టాండ్ లో డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు, ఉపాధ్యాయులకు, గులాబీ లు అందజేసే ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గత 19 సంవత్సరాల నుండి ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్న ఐ .పద్మ కుమారి కి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి ఎంతో ఉన్నతమైనది అని, ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఘనత వారి చేతుల్లో ఉంటుందని, భవిష్యత్ తరాలకు పునాదులు వేసేదే ఉపాధ్యాయులని కొనియాడారు. అదేవిధంగా అంగన్వాడి సూపర్వైజర్ సంధ్యా రాణికి గులాబి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో ఆర్టీసీని ఆదరించి ముందుకు నడిపించేందుకు తోడ్పడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, స్టేషన్ మేనేజర్ చంద్ర రావు, వి బి ఓ కిన్నెర ఆనంద్, టి ఐ సుబ్బారావు, ఎడిసిలు బాలస్వామి, వెంకటయ్య, తిరుపతయ్య, సిబ్బంది ఇజ్రాయిలు ,తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సహాయం చేసిన పూజారులు.



కారేపల్లి, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి: గత ఐదు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఖమ్మం పట్టణంలోని మున్నేరు వాగు పక్కన ఉన్నటువంటి వారు ఇండ్లు వరదతో నిండిపోవడంతో నిలువ నీడ లేక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో మేము సైతం సహాయానికి ముందుంటామని కారేపల్లి, కామేపల్లి, గార్ల, రఘునాథపాలెం మండలాల విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాష్ శర్మ, ఉపాధ్యక్షులు వేములపల్లి సురేష్ శర్మ, కార్యదర్శి గణపతి పట్ల లక్ష్మీనారాయణ, కోశాధికారి గణపతి బట్ల మధుసూదన శర్మ ల ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మార్త ప్రసాద్ కి గురువారం పదివేల రూపాయలు నగదు, నాలుగు క్వింటాల రైసు, వందమందికి సరిపోను దుస్తులు అందజేయడం జరిగిందని అధ్యక్షులు కొత్తలంక కైలాష్ శర్మ తెలియజేశారు.

# వరద బాధితులకు నిత్యవసరాల పంపిణీ.



## జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్.

కారేపల్లి,సెప్టెంబర్5,(ప్రజాజ్యోతి: సింగరేణి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్థిక ఇబ్బందులు పడుసున్న మండల కేంద్రమైన కారేపల్లిలోని 30 కుటుంబాలకు అండగా నిలిచారు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్. గత వారం రోజుల క్రితంనుంచి కురుస్తున్న వర్షాలకు నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులు ఇబ్బంది పడుతుండడంతో గురువారం నిత్యావసర సరుకులు అందజేసి ఆ కుటుంబాలకి అండగా నిలిచారు. దీంతోపాటు బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన మాధవాచారికి కొంత ఆర్థిక సాయం అందజేశారు.నిరుపేదలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గ్రహించి వారి కుటుంబాలకు నిత్యావసరాలు అందజేసినట్లు గౌస్ ఉద్దీన్ తెలిపారు. మరో నాలుగు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి ప్రజలకు ఆయన సూచించారు.

# శభాష్ ఎమ్మెల్యే రాందాస్ నాయక్. సింగరేణి మండల ప్రజలు.



కారేపల్లి ,సెప్టెంబర్ 5,ప్రజాజ్యోతి: గత ఆదివారం నుంచి వరదలతో సింగరేణి మండలం తోపాటు వైరా నియోజకవర్గ అతలాకుతలమవుతుంటే నిరంతరం అధికారులతో పర్యవేక్షణ ఒకవైపు, రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సింగరేణి మండల పరిధిలోని గంగారం తండా గ్రామానికి చెందిన యువ శాస్త్రవేత్త మృతి మరొకవైపు జరిగిన నేపథ్యంలో మొక్కవోని దీక్షతో రెండింటిని సమాంతరం చేసుకుంటూ తన సేవలని ప్రజలకు అందించారు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాసు నాయక్. వరద నీటిలో గల్లంతై మృతి చెందిన తండ్రి, కూతురు మోతిలాల్, అశ్విని కుటుంబానికి రాష్ట్రం మొత్తం అండగా ఉందని చాటి చెప్పేందుకు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ చేసిన కృషి అనిర్వచనియం అని మండల ప్రజలు బహిరంగంగానే కొనియాడుతున్నారు. గంగారం తండా గ్రామానికి వచ్చి మృతులకు నివాళులు తెలియజేసి వారి కుటుంబానికి నేనున్నానంటూ భరోసా కల్పించారు. తను స్వయంగా తక్షణ సహాయం కింద 50 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. అంతటితో ఊరుకోకుండా ఈ విషయాన్ని ఖమ్మం జిల్లా మంత్రుల దృష్టికి తీసుకొని వెళ్లి అవసరమైన పరిహారాన్ని అందించాలని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఇదే తరుణంలో ముఖ్యమంత్రి ఖమ్మం పట్టణంలోని వరద బాధితుల పరామర్శ నిమిత్తం ఖమ్మం వచ్చారు ఇదే అదునుగా భావించి ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జిల్లా మంత్రుల సహకారంతో గంగారం తండా కు తీసుకొని వచ్చి సాక్షాత్తు ముఖ్యమంత్రి మీ కుటుంబానికి భరోసా ఉన్నాను అని తెలియజేయడం వెనుక గిరిజన కుటుంబం, ప్రజల పైన వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కు ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుంది అని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. యువ శాస్త్రవేత్త మృతి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించడంతో ప్రతిపక్షాలు దురదృష్టవశాత్తు జరిగిన సంఘటనను రాజకీయ కోణంలో విమర్శలు చేయకుండా అడ్డుకోవడమే కాకుండా, ఒకానొక సందర్భంలో హరీష్ రావు గంగారం తండా పర్యటన సిద్ధమయ్యారు. ఇవన్నీ ముఖ్యమంత్రి పర్యటనతో పటాపంచలు అయిపోయాయి. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఆలస్యం చేయకుండా వెంటనే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి బాధితులకు నష్టపరిహారం చెక్కులను అందించేందుకు బుధవారం వచ్చిన ఎమ్మెల్యే నిబద్ధతకు, గిరిజన కుటుంబానికి అండగా నిలవాలని ఉన్న తపనకు, కాంగ్రెస్ శ్రేణులతో పాటు మండల ప్రజలు సైతం మెచ్చుకుంటున్నారు.బుధవారం పేరుపల్లి వద్ద బుగ్గ బాబు పొంగి పొర్లడంతో సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలోకి నీళ్లు చేరుకున్నాయి అని తెలియడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొని స్వయంగా నీళ్లలో తిరుగుతూ వరద పరిస్థితిని పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలతో మండల ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నిలిచి ఉంటాడని మండల ప్రజలు, అధికారులు పేర్కొంటూ ఆయన సేవలు ఇబ్బందులలో ఉన్నటువంటి ప్రజలపై తనకున్న తపనను, ఎప్పటికీ మండల ప్రజలము మరిచిపోమని చర్చించుకుంటున్నారు.

## కారేపల్లిలో అమ్మ ఆసుపత్రి ప్రారంభం.



కారేపల్లి,సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి: మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని డాక్టర్ సామినేని రాఘవులు అన్నారు. సింగరేణి మండల కేంద్రం కరేపల్లి లోని బస్టాండ్ సెంటర్లో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ హాస్పిటల్ ను ఆసుపత్రి యాజమాన్యంతో పాటు కారేపల్లి కి చెందిన ప్రముఖ డాక్టర్ రాఘవులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ...అత్యాధునిక పరికరాలతో లాబ్స్, అన్ని రకముల పరీక్షలు,చిన్నపిల్లలను ప్రత్యేకంగా చూడబడునని అన్నారు.24 గంటల డాక్టర్ల పర్యవెక్షణలో అత్యవసరమైన వైద్యము అందించబడుతుందని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భగత్ సింగ్,డాక్టర్ సుభాష్ చంద్రబోస్,పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకోవాలి..

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుజ్జర్లపూడి చింటూ..



తల్లాడ, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్): మానవసేవే మాధవసేవ గా భావించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన మదర్ థెరిస్సాను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల యువ నాయకులు గుజ్జర్లపూడి చింటూ సూచించారు. మదర్ తెరిసా వర్ధంతి సందర్భంగా గురువారం తల్లాడలో ఉన్న ఆమె విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న సూక్తితో ఆమె ఎంతోమంది అభాగ్యులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఆమె పోరాట పటిమను, దాతృత్వాన్ని పూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కార్యకర్తలు ఉన్నారు.

## క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు.



### గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

ఏన్కూర్, సెప్టెంబర్ 5. ప్రజా జ్యోతి : ఏన్కూరులోని బాలుర గురుకుల విద్యాలయాన్ని గురువారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సందర్శించారు. విద్యాలయ పరిసరాలను, తరగతి గదులను, డార్మెటరీని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. గురుకుల పాఠశాల సమస్యలను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు.

## వరద బాధితులకు అక్షయ ఫౌండేషన్ అధ్వర్యంలో భోజనాలు పంపిణీ...



ముదిగొండ సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి) : గత శనివారం నుంచి కురిసిన భారీ వర్షాల వల్ల ఖమ్మంలోని మున్నేరు ఎవరు ఊహించని స్థాయిలో వరద రావటంతో పూర్తిగా ఇళ్లు మునిగి చాలా కుటుంబాలు సర్వం కోల్పోయారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు చాలా మంది తమ వంతు భాధ్యతగా బాధితులకు సహాయసహకారాలు అందిస్తుండగా అందులో భాగంగానే ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన అక్షయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంట నాగేశ్వరరావు అధ్వర్యంలో వారి కుటుంబం సభ్యులతో కలిసి ఖమ్మంలోని వరద బాధితులకు స్వయంగా భోజనాలను తయారు చేసి ఇంటికి ఇంటికి తిరిగి వాళ్లకు భోజనాల ప్యాకెట్లులు, వాటర్ బాటిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంట నాగేశ్వరరావు మాట్లాడుతూ అక్షయ ఫౌండేషన్ ద్వారా చాలా సేవా కార్యక్రమాలను నిర్వహించమని, ఈ వరదల వల్ల అనేక కుటుంబాలు సర్వం కోల్పోయిన్నారని వారు తినటానికి కూడా తిండిలేని సమయాన్ని గడుపుతున్నారన్నారు. వరదల ఇలాంటి ఏనాడు చూడలేదన్నారు. బాధితులను బాధలు వర్ణించలేవన్నారు. అక్షయ ఫౌండేషన్ అధ్వర్యంలో మా వంతుగా ఇంక అనేక కార్యక్రమాలు చేపడతమ్మారు.

## బాంబు పేలుడు తీవ్రతకు కుప్పకూలిన ఇల్లు.



సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 5:(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన మునగాల రాములు నివాస గృహం నేల కూలింది. గత నాలుగు ఏళ్లగా సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ ల వల్ల పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి తడవడంతో గురువారం సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న మూడు గంటల సమయంలో పేలుడు తీవ్రతకు నేల కూలింది. ఈ ఘటనలో గృహ సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయింది. ఈ ప్రమాద సమయానికి గృహంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది అదే ఉండి ఉంటే మా పరిస్థితి ఏమై ఉండేదని రాములు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన రెండు నెలల వ్యవధిలో ఇది రెండో ఘటనగా గ్రామస్తులు తెలిపారు. కిష్టారం గ్రామంలో రోజుకు ఒక ఇల్లు కూలుతున్న నిత్యం ఏదో ఒక ప్రమాదంలో ప్రజలు మరణిస్తున్న సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం తమను పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా స్పందించి సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు తమ ప్రాణాలతో చెలగాటమాడకుండా తమకు పునరావాసం కల్పించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్ల రమేష్, బిక్షపతి, పత్తిపాటి అశోక్, పత్తిపాటి రామకృష్ణ, పరగడుపు శివ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏపె శ్రీను కుటుంబానికి ఆర్థిక సహాయం.

కారేపల్లి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: గత నెలలో అనారోగ్యంతో మరణించిన రేగుల గూడెం గ్రామపంచాయతీ కార్మికుడు ఏపె శ్రీను కుటుంబానికి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (CITU) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి మండలంలోని 41 గ్రామపంచాయతీ కార్మికుల సహకారంతో 50Kg ల బియ్యం, 8000 రూపాయల నగదు ఏపే శ్రీను కుటుంబానికి గురువారం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర మాట్లాడుతూ ఏపె శ్రీను కుటుంబం పేద గిరిజన కుటుంబం, చిన్న ఆడపిల్లలు గల కుటుంబం ,నిత్యం అనారోగ్యంతో,ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబమని, కేవలం గ్రామపంచాయతీ కార్మిక వృత్తిమీదనే జీవించే కుటుంబమని,ఆ కుటుంబానికి సహకరించాలని మంచి ఉద్దేశంతో మండలంలోని గ్రామపంచాయతీలకు సంబంధించిన కార్మికులు తమ తోటి కార్మికునికి సహకరించే విధంగా ఐక్యంతో ఈ సహకారాన్ని అందించారని కె. నరేంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు కేవలం రూ 9000లు మాత్రమే జీతం ఇస్తున్నది ఆ జీతం సరిపోక ఆర్థిక సమస్యలతో కుటుంబం గడవక గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారికి కనుక కనీస వేతనం 26,000 అమలు జరిపి,పర్మినెంట్ చేసి ఉంటే, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి ఉంటే వారి



జీవితం సుఖమయం అయి ఉండేదని, శ్రీను అనారోగ్యంతో మరణించడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే స్థితి ఉన్నదని అందుకొని ప్రభుత్వం శ్రీను కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామపంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనం, పెర్మనెంట్ చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కె నరేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ హుస్సేన్ ,ఎస్ నాగేశ్వరరావు, కోశాధికారి గుగులోతు శ్రీను,నాయకులు అర్జున్ రావు, సుక్య,సుకల నాగేశ్వరరావు,భూక్య కిరణ్,పాషా ,షరీఫ్, బ్రహ్మం పాల్గొన్నారు.

## ఉద్యోగాలు తిరిగి ఇవ్వాలని సోలార్ ప్లాంట్ ముందు ధర్నా.




కారేపల్లి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న 35 మంది సెక్యూరిటీ గార్డులను అక్రమంగా తొలగించడాన్ని నిరసిస్తూ గురువారం సోలార్ ప్లాంట్ ముందు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాకు కారేపల్లి, మాజీ జడ్పిటిసి, వాంకుడోత్ జగన్ నాయక్, ఉసిరికాయలపల్లి, మాజీ సర్పంచులు, భానోత్ బస్సీలాల్ భాగ్యనగర్, ఇస్లావత్ బస్సీలాల్ ,పోలంపల్లి, ధారావత్ బద్రునాయక్, గూగులోత్ సక్రు, కాంగ్రెస్ నాయకులు బోడ రవి, ఆదివాసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పూనెం,శివరాం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు తేజ లు పాల్గొని మాట్లాడుతూ ఇక్కడ నిర్వాసితులుగా భూములు కోల్పోయిన వాళ్ళ ,సింగరేణి కాలుష్యానికి, బాంబుల శబ్దానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న భూనిర్వాసితుల పిల్లలు సోలార్ ప్లాంట్ లో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారని అన్నారు .8 నెలలుగా పని చేయించుకుని గత మూడు రోజులుగా సెక్యూరిటీ గార్డ్సను తొలగించడం అన్యాయమని అన్నారు. తొలగించిన వారిని వెంటనే విధులలోకి తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కారేపల్లి ఎస్సై ఎన్ . రాజారామ్ ఆందోళనకారుల వద్దకు వచ్చి,సిఐ బి. తిరుపతి రెడ్డి వద్దకు తీసుకువెళ్లగా మాజీ ప్రజా ప్రతినిధులతో, యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. అనంతరం సిఐ సింగరేణి జీఎం, సోలార్ కాంట్రాక్టర్ అనిల్ తో ఫోన్లో మాట్లాడగా,జీఎం ఎటువంటి ఆందోళనలు చేయవద్దని, తాను శనివారం మాట్లాడతానని, అన్నారు. దాంతో ఈ కార్యక్రమం తాత్కాలికంగా రెండు రోజులు వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఐఎఫ్ టి యు, యూనియన్ నాయకులు అబ్దుల్ నబి షేక్ యాకుబ్ షావలి, తాళ్లూరి కృష్ణ, సెక్యూరిటీ గార్డులు, గాంధీ, ఏ. కిరణ్ ,జి .శివ లాల్ కుమార్, వీరేందర్ సింగ్, వాసం కిషోర్, కే. శ్రీను, ఆర్. వెంకటేశ్వర్లు, కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణమ్మ చిత్రపటానికి తుమ్మల,ఎంఎల్ఏ నివాళి.





సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి. : పట్టణంలోని సీనియర్ రాజకీయ నాయకులు, మంత్రి తుమ్మల ముఖ్య అనుచరుడు చల్లగుండ్ల నరసింహారావు వారి మాతృమూర్తి అన్నపూర్ణమ్మ ఇటీవల మృతిచెందగా గురువారం దశదినకర్మ లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయగా, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు.ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, వినుకొండ కృష్ణ, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాద్, చారి, గఫర్, దూదిపాల రాంబాబు, రఫీ, గ్రాండ్ మౌలాలి, సాలి పవన్ కుమార్, కంటే అప్పారావు, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు నాయకులు అధికంగా పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఏన్కూర్, సెప్టెంబర్ 5. ప్రజా జ్యోతి : మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏన్కూరు, తిమ్మరావుపేట, జన్నారం, బిఆర్ పురం తదితర గ్రామాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరగతి గదిలో దేశ భవిష్యత్ ఉంటుందని చాటి చెప్పిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని ఏన్కూర్ హై స్కూల్ హెచ్ఎం కూరాకుల సైదయ్య అన్నారు. సమాజ ప్రగతికి ఉపాధ్యాయులు మార్గదర్శకులు అని అన్నారు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## ప్రకృతి వైపరీత్యాలను మనోధైర్యంతో ఎదుర్కోవాలి

మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు



కూసుమంచి సెప్టెంబర్ 05 ప్రజా జ్యోతి: ప్రకృతి విపత్తు సంబంధించినప్పుడు ప్రజలు మనోధైర్యంతో ఎదురుకోవాలని మాజీ ఎంపీ టీసీ మాదాసు ఉపేందర్ రావు పిలుపునిచ్చారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల అప్రమత్తతోనే ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోవడం సాధ్యమవుతుందన్నారు. ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో జీవించడం ద్వారా విపత్తుల వల్ల జరిగే ప్రమాదాలను అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న సహాయ కార్యక్రమాలు విజయవంతం కావడం కూడా ప్రజల మీదనే ఆధారపడుతుందన్నారు. భారీ వర్షాలు, వరదలు వలన తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు అండగా నిలవడానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. వరద ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న వారికి అండగా నిలిచేందుకు ఖమ్మం జిల్లా ప్రజలు సత్వరంగా ముందుకు వస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు.

## అన్నపూర్ణమ్మ చిత్రపటానికి తుమ్మల,ఎంఎల్ఏ నివాళి.



సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి.: పట్టణంలోని సీనియర్ రాజకీయ నాయకులు, మంత్రి తుమ్మల ముఖ్య అనుచరుడు చల్లగుండ్ల నరసింహారావు వారి మాతృమూర్తి అన్నపూర్ణమ్మ ఇటీవల మృతిచెందగా గురువారం దశదినకర్మ లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయగా, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు.ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, వినుకొండ కృష్ణ, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాద్, చారి, గఫర్, దూదిపాల రాంబాబు, రఫీ, గ్రాండ్ మౌలాలి, సాలి పవన్ కుమార్, కంటే అప్పారావు, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు నాయకులు అధికంగా పాల్గొన్నారు.

# ప్రధాన లక్ష్యం, ప్రజల సంక్షేమమే.





## వరద బాధితులకు అండగా ప్రభుత్వం.

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

ఏన్కూర్, సెప్టెంబర్ 5. ప్రజాజ్యోతి : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం ఏన్కూర్ లోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లబ్ధిదారులకు అందజేశారు. 57 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా 76 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా జిల్లాలో వర్షం భీభత్సవం సృష్టించిందని వైరా నియోజకవర్గంలోని పలు మండలాల్లో పంట నష్టం జరిగిందని అన్నారు. వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. అధికారుల క్షేత్రస్థాయిలో తిరిగి, పంట నష్టం పూర్తిస్థాయిలో అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపించాలన్నారు. తద్వారా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామన్నారు. అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.ప్రస్తుత కార్యక్రమానికి అధికారులు రాలేదని ఇలాంటి సంఘటన పునరావృతం కాకూడదని అన్నారు. అధికారులు అందరూ తప్పనిసరిగా రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, స్వర్ణ నరేందర్,మేడ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు పొంగులేటి ట్రస్ట్ సాయం





## పంపిణీ సిద్ధమవుతున్న నిత్యావసరాలు, వస్త్రాలు

## శుక్రవారం నుంచి బాధితులకు అందజేత

## ఇప్పటికే గత నాలుగు రోజులుగా ట్రస్ట్ తరుపున ఆహారపానీయాల పంపిణీ

కూసుమంచి సెప్టెంబర్05 ప్రజా జ్యోతి : పాలేరు నియోజకవర్గ ముంపు బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు తన వంతు సాయం కూడా అందించాలనే సద్దుదేశ్యంతో తన తల్లిదండ్రుల పేరిట నెలకొల్పిన పొంగులేటి స్వరాజ్యం- రాఘవ రెడ్డి ట్రస్ట్ తరుపున సాయం చేయాలని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్ణయించారు. ఇప్పటికే పాలేరు నియోజకవర్గంలో ముంపు బాధితులకు గత నాలుగు రోజులుగా ఆహార పానీయాలను ఉదయం, సాయంత్రం పంపిణీ చేస్తున్నారు. ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి



బాధిత కుంటుబాలకు బియ్యం, పప్పు, నూనె, కారం, చింతపండు, ఉల్లిగడ్డలు ఇలా పది రోజులకు సరిపడా నిత్యావసరాలతో పాటు మహిళలకు చీరలు, పురుషులకు లుంగీలు, టీ షర్ట్ లతో పాటు కండువాలు, బెడ్ షీట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ముంపుకు గురైన అన్ని కుటుంబాలకు ఈ సాయం అందేలా ప్రణాళిక రూపొందించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో పాటు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ తుంబూరు దయాకర్ రెడ్డి పంపిణీ ఏర్పా ట్లను పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి వీటిని పంపిణీ చేయనున్నారు.

# గ్రానైట్ ట్రేడర్స్ & మార్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ %డ% మార్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కరుణగిరి సమీపంలో గల రాజీవ్ గృహ నిర్మాణ అపార్ట్మెంట్స్ నందు వరదలతో ఇబ్బందులు ఎదురు పడుతున్న వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అసోసియేషన్ యొక్క గౌరవ సలహాదారులు బండి కృష్ణారావు, వెంపటి ఉపేందర్, నరేందర్, అధ్యక్షులు కిషన్ సెక్రెటరీ షేక్ జానీ, ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం, కృష్ణ, మిగతా సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది




# కుతుంబాక బసవ నారాయణ కుటుంబానికి ఎంపీ పరామర్శ



ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి: వీ. వెంకటాయపాలెం కు చెందిన సీనియర్ నాయకులు కుతుంబాక బసవ నారాయణ మృతి చెందగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా% శీ% రెడ్డి గురువారం నివాళులర్పించారు. మృతదేహాన్ని సందర్శించి.. కుటు ంబ సభ్యులను ఓదార్చారు. కాపా ఆదినా రాయ ణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన వైరా గాంధీ నగర్ వాసులు



వైరా, సెప్టెంబర్ 05 ( ప్రజా జ్యోతి ): వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డు గాంధీ నగర్ లో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు సౌజన్యంతో 20 మంది సభ్యులు ఖమ్మం వరద బాధితుల సహాయార్థం కింద 100 కేజిలు బియ్యం, 22 కేజీల కందిపప్పు, 100 నూనె ప్యాకెట్లు మరియు పెద్ద ఎత్తున బట్టలను పంపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం మా వంతు చేయూతని అందించాలని ఉద్దేశంతో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు సహకారంతో వరద బాధితులకు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ కు చెందిన నందిగామ సుజాత, నాళ్ళ నాగమల్లేశ్వరి ,నాగు బండి పద్మ, నాళ్ల నాగేశ్వరరావు, అనుమెలు చంద్రం, రాయల ప్రసాదరావు, విష్ణువర్ధన్ రావు, జుజ్జూరు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వరద బాధితులకు 300 దుప్పట్లు పంపిణీ



ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లా కలెక్టర్ గారి పిలుపు మేరకు ఖమ్మం వరద బాధితుల సహాయార్థం ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తరుపున 300 బ్లాంకెట్స్ ఖమ్మం జిల్లా కలెక్టర్ గారికి మరియు జిల్లా పౌర సరఫరాల అధికారి గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఖమ్మానికి వరదరాటం చాలా బాధాకరమని ఈ సందర్భంగా వారు అన్నారు ఖమ్మం జిల్లా పెట్రోల్ బంక్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు భవిష్యత్తులో చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర ప్రగడ రంగనాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీమతి కూ రపాటి మంజుల, కోశాధికారి రవి కుమార్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మోతుకూరి గోపాల రావు,EC మెంబెర్స్ దమ్మలపాటి నగేష్,అద్దంకి విప్లవ కుమార్,వెగ్గలం శ్రీను,దొరెపల్లి రవి,బాణోత్ రామూర్తి నాయక్, దారావత్ కీమా నాయక్ పాల్గొన్నారు

# వరద బాధితులకు సీపీఐ దాతృత్వం



CPI -AISF ఆధ్వర్యంలో మున్నేరు వరద బాధితులకు భోజనాలు వితరణ..

ప్రారంభించిన ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు శింగు నరసింహారావు

ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ

మున్నేరు వరద బాధిత కుటుంబాలకు అండగా సిపిఐ ఏఐఎస్ఎఫ్



ఖమ్మం, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి : ఖమ్మం నగరంలో వెంకటేశ్వర నగర్ మున్నేరు వాగు పొంగటంతో పలు కుటుంబాలు తీవ్రంగా నష్టపోయారు. ఈ వరదలు విపత్తుపై స్పందించిన సిపిఐ, ఎఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితుల ఆధ్వర్యంలో సుమారు 500 మంది మున్నేరు వరద బాధితులకు భోజనాల వితరణ చేశారు. భోజన వితరణ కార్యక్రమాన్ని ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు సింగ్ నరసింహారావు ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో జరిగిన ప్రకృతి- విపత్తు సమయాల్లో సిపిఐ, ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ బాధితులకు అండగా నిలిచిందన్నారు. పోరాటాలు ఉద్యమాలు తోపాటు సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. మున్నేరు వాగు వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు. అకాల వర్షం కారణంగా వరద ముంపకు గురైన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం తో పాటు ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వరద బాధితులకు, సీపీఐ ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ అండగానే ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లు, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు పోటు పూర్ణచంద్రావు. ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ సహాయ కార్యదర్శి శివ. జిల్లా నాయకులు రాకేష్, ప్రతాప్, బాలాజీ, సునీల్, గోపి నరేష్, సాయి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మిస్టు కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు.




సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి. : మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో గురువారం గురుపూజోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరసాఎండెంట్ చలసాని సాంబశివరావు హాజరై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడుగా, బెనారస్ హిందూ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా పని చేశారని, ఎందరో విద్యార్థులను ప్రపంచానికి గుర్తుండే విధంగా మేధాశక్తిని పెంపొందించి నారాని, అదేవిధంగా విద్యా రంగానికి, భారత ప్రభుత్వానికి ఎన్నో సంస్కరణలు చేసి గుర్తుండేలా రూపొం దించారని, ఆయన సేవలో విద్యరంగానికే కాకుండా ,భారత రాష్ట్రపతిగా ఊపరాష్ట్రపతిగా, ఎన్నో సేవలు అందించారన్నారు. ఆయన జన్మదిన వేడుకలు 1962 సంవత్సరం నుండి లాంచనంగా ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఆయన 136వ జయంతి వేడుకలను మన కళాశాలలో జరుపుకొనుటకు ఆనందపడు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజనీరింగ్ డీన్ జాకీర్ హుస్సేన్, సిఎస్సి విభాగ అధిపతి మారే శ్వరరావు, భార్గవ్, రాజశేఖర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విపత్కర సమయంలో దాతృత్వాన్ని చాటండి




సిపిఐ ఆధ్వర్యంలో కన్నతండాలో దుస్తుల పంపిణీ

ఖమ్మం, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి :విపత్కర సమయంలో విజ్ఞులు దాతత్వాన్ని చాటి బాధితులను అదుకోవాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఎన్నడు చవిచూడని వరద బీభత్సాన్ని చవి చూస్తున్నామని సర్వసం కోల్పోయిన బాధితులకు బాసటగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జివి మాల్ సహకారంతో ఖన్మల రూరల్ మండలం కన్నతండాలో వరద బాధిత 250 కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి చీర, పంచె, కండువ, ఇతర దుస్తువులను అందించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ దాతృత్వాన్ని చాటిన జీవి మాల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని ఆయన కోరాడు. ఆకేరు నది పొంగడంతో అజ్మీరతండాలోని వందలాది ఇండ్లు ముంపుకు గురయ్యాయని ఆకస్మాత్తుగా వరద రావడంతో కట్టుబట్టలు తప్ప ఏమి మిగలలేదన్నారు. ప్రభుత్వం స్పందించే వరకు ఆగకుండా సిపిఐ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో బాధితులకు సహాయ సహకరాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపాడు. బాధితులకు భోజన సౌకర్యం, నుంచినీళ్లు, దుస్తులు అందిస్తున్నామని యువజన విద్యార్థి సంఘాలు స్వచ్ఛందంగా బాధితులకు సహకారం అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి, తాజా మాజీ సర్పంచ్ అజ్మీర ఉప్ప మాజీ ఎంపిటిసిలు ఏలూరి భాస్కర్రావు బానోత్ రామ్మూర్తి, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి మల్లయ్య, సిపిఎం నాయకులు భూక్యా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపుకు గురైన రాకాసి తండ వరద బాధితులకు చేయూత



సయ్యద్ మదర్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి : మున్నేరు వరద ప్రభావం తో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న అన్నార్తులను ఆదుకునేందుకు మానవతావాదులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీజ పిలుపునిచ్చారు. గురువారం మున్నేరు వరద ఉధృతికి ఇండ్లు మునిగి, నిత్యావసర వస్తువులు, బట్టలు, ఆస్తులు కోల్పోయి కట్టు బట్టలతో అనాధలుగా మిగిలిపోయిన తిరుమలాయపాలెం మండలం రాకాసితండా వాసులకు సయ్యద్ మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ లు అండగా నిలిచాయి. గురువారం రాకాసి తండ వాసులకు జాయింట్ కలెక్టర్, తహసిల్దార్ చేతుల మీదుగా దుప్పట్లు, లుంగీలు, నైటీలు, టవల్సు లతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఆప దలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన మదర్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ వారి ప్రతినిధులను ఆమె ప్రశంసించారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రభుత్వం మీదనే ఆధారపడకుండా స్వచ్ఛంద సంస్థలు, చారిటబుల్ ట్రస్టులు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు. ఇబ్బందుల్లో ఉన్న తమను ఆదుకున్న ట్రస్ట్ సభ్యులకు తండావాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ అఫ్జల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో మహమ్మద్ సిలార్ సాహెబ్, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, మండల నాయకులు పోట్ల కిరణ్, గుగ్గిళ్ళ అంబేద్కర్, తాటికొండ కిరణ్, జడల నగేష్, సయ్యద్ సైదా, ఇమామ్, షేక్ సైఫుద్దీన్, ఉపేందర్, జడల రమేష్ మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్, తిమ్మిడి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయల్ లేకుండా చూడాలి



ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: ఖమ్మం మున్నేరు వరదలతో ఉపశమనం కలుగుతున్న ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. బొక్కలగడ్డ, మంచికంటినగర్ నందు జరుగుతున్న విద్యుత్ మరమ్మత్తు పనులను పరిశీలించారు.

## పారిశుధ్య పనుల్లో వేగం పెంచాలి

ఖమ్మం, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: పారిశుద్ధ్య పనుల్లో వేగం పెంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ ముంపు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య, సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె తిరుమలాయపాలెం మండలం రాకాశితండా, కూసుమంచి మండలం పాలేరు, ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి లలో పర్యటించి తనిఖీలు చేశారు. పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేయాలని, వ్యాధులు దరిచేరకుండా బ్లీచింగ్, దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ చర్యలు తీసుకోవాలని అన్నారు. వైద్య శిబిరాల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, ప్రజలకు ఆరోగ్య పరిరక్షణకై అవగాహన కల్పించాలని అన్నారు.

# బంధం పల్లి వరద బాధితులకు బిజెపి ఆధ్వర్యంలో చేయూత



**నూతన వస్త్రాలు పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ రావు**

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి : గత ఐదు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని బీరోలు పెద్ద చెరువుకు గండి పడటంతో చెరువుకు దిగువున ఉన్న బంధం పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ మొత్తం ముంపుకు గురై గురై వరద ల్లో బందపల్లి గ్రామ ప్రజలు కట్టుబట్టలతో ఇళ్లలో నుండి ప్రాణాలు రక్షించుకోగా ఇండ్లలో వస్తువులు దాన్యం మొత్తం కూడా నీళ్లలో మునిగిపోవడంతో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద్ రావు సొంత ఖర్చులతో నూతన వస్త్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్ల శ్రీను, బిక్షం, మధు, రాములు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.



సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి : మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఊటుకూరు శేషారత్నకుమారి మాట్లాడుతూ మన దేశానికి సెప్టెంబర్ 5 న ప్రత్యేక దినోత్సవాన్ని జరుపుకోవటానికి ద్వితీయ రాష్ట్రపతిగా కావటమే కాకుండా, ఉపాధ్యాయుడిగా ఎందరో విద్యార్థులను తీర్చి దిద్దిన ఘనత ఆయనకే దక్కిందని, విద్యపై అనేక సంస్కరణలు చట్టాలను తీసుకొచ్చి, భారతరత్న అందుకున్న మహనీయుడని, అందుకే ఆయన జన్మదినము సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది లేకుంటే న్యాయం లేదు, డాక్టర్ లేకపోతే వైద్యం లేదు, పోలీస్ లేకపోతే భద్రత లేదు, ఇంజనీరింగ్ లేకపోతే టెక్నాలజీ లేదు, గురువు లేకపోతే పై వాళ్ళు ఎవరూ లేరు అంటూ గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, రాజ్యసభ సభ్యులు, ఫార్మాసిటీకల్ కంపెనీ అధినేత, బండి పార్థసారథి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్వదా అధ్యాపకులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద బాధితురాలికి 25 కేజీ ల బియ్యాన్ని అందించిన ఆర్టీసీ ఆనంద్




**ఆనంద్ ను అభినందించిన శాంతినగర్ వాసులు**



కల్లూరు సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి): పట్టణ పరిధిలోని శాంతినగర్ కు చెందిన గుండ్రా వెంకటమ్మ ఇల్లు గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరదతో నిండిపోవడంతో కట్టుబట్టలతో వేరే వాళ్ళ ఇంట్లో తలదాచుకుంటుంది. విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న ఆర్టీసీ ఆనంద్ (కిన్నెర. ఆనందరావు) తన దాతృత్వంతో 25 కేజీల సాంబ మసూరి బియ్యాన్ని ఆమెకు అందించి గొప్ప మనసును చాటుకున్నారు. ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఆమె భర్త మృతి చెందడం ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతుంది. ఈ నేపథ్యంలో గత నాలుగు రోజులగా భారీ వర్షాలు కురుస్తుండటం ఉన్న రేకుల ఇల్లు కూడా వరదతో నిండిపోవడంతో ఇంట్లో సామానులన్నీ పాడై పోయాయి. దీంతో ఆమె దిక్కుతోచని స్థితిలో ఉండి పక్కన వారింట్లో కట్టుబట్టలతో తలదాచుకుంటుంది. విషయం తెలుసుకున్న సత్తుపల్లి డిపో కండక్టర్ కిన్నెర ఆనందరావు గురువారం ఉదయం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా 25 కిలోల బియ్యం ఆమె అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గతంలో కూడా ఈమెకు అనారోగ్యం కారణంగా ఆపరేషన్ అయిన సందర్భంలో ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం కొంత నగదును అందించారు. ఆర్టీసీ ఆనంద్ సేవా గుణాన్ని చూసి పలువురు పుర ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా సర్వేపల్లి జయంతి వేడుకలు.





సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి. : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 136వ జయంతి వేడుకలను, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో గల సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, రచయితగా, కవితగా ,ఎన్నో అవార్డులు తీసుకొని విద్యా రంగానికే వన్నె తెచ్చిన మహనీయుడని, విద్యని చట్టాలపై సంస్కరణలు చూపిన గొప్పవాడని, భారతదేశానికి ఉప రాష్ట్రపతిగా ,రాష్ట్రపతి పదవి బాధ్యతలు చేపట్టి, ఎన్నో అవార్డులు తీసుకున్న మహనీయుడిని నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థితిలో వెళ్ళటానికి మార్గం అన్నారు. ఉపాధ్యాయుడు అంటేనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు తీర్చిదిద్దే వారని, విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే ఒక ఆయుధం అని, గురువే లేకుంటే విద్య కు విలువ లేదని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందారంటే మూల కారణం గురువేనని, గురుపూజోత్సవ ద్వారా గురువులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎంసి చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, నీరజ ప్రభాకర్, గాదె చెన్నారావు, రఫీ, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్, పామర్తి నాగేశ్వరావు,కమల్ పాషా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు రగ్గులు పంపిణీ చేసిన చినజీయర్ స్వామి



ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: ఖమ్మం నగరం లో భారీ విధ్వంసం జరిగిందని విషయాన్ని తెలుసుకుని వరద బాధితులను పలకరించి మానసిక మనో ధైర్యాన్ని నింపారు . ఖమ్మం కు ఇంతటి విపత్తు రావడం చాలా బాధాకరమని లోతట్టు ప్రాంతాలలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు . వరద బాధితులకు రగ్గులు , వాటర్ ప్యాకెట్స్ , బిస్కెట్ , ఫ్రూట్స్ లను సుమారుగా 500 నుంచి 600 మందికి పంపిణీ చే శారు . అలాగే విజయవాడ లో కూడ వరద బాధితులకు ఆహార పదార్థాలు , రగ్గులు అందించారు . ఈ కార్యక్రమంలో వికాస్ తరంగణి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు , వెంపటి లక్ష్మీనారాయణ , పారేపల్లి లక్ష్మీనారాయణ , శాంతి , ఉష , పద్మావతి , పోట్ల మాధవరావు , శేఖర్ , కొత్తగూడెం వికాస్ తరంగిణి సభ్యులు , రమాదేవి , మధు స్వామి మరియు సింగరేణి వారు కూడా పాల్గొన్నారని తెలిపారు .

# అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలి

### రాకాసి తండ వరద బాధితుల పర్యవేక్షణలో

### డి ఎంహెచ్ ఓ వట్టికూటి సుబ్బారావు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి : వరద ముప్పుకు గురైన రాకాసి తండా లో అంటు వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని డి ఎం హెచ్ ఓ వట్టికూటి సుబ్బారావు తెలిపారు. బుధవారం మండలంలోని రాకాసి తండా వరద బాధితుల పునరావసకేంద్రమైన జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అజ్మీర తండ గ్రామపంచాయతీ శివారు రాకాసి తండాలో ఆయన పర్యటించి వైద్య సిబ్బంది కి ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పరిశుభ్రమైన నీరు ఆహారం తీసుకునే విధంగా సూచనలు చేయాలని డయేరియా రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.


ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పి వినయ కుమారి, ఏఎన్ఎం లు ఆర్ సీత, అనిత. ఆశా వర్కర్లు రేణుక, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద బాధితులకు బిజెపి అండగా ఉంటుంది

### వరద బాధితులకు భోజనం దుస్తులు పంపిణీ చేశాం

### ఖమ్మం మున్నేరు వరదల శాయంపై కేంద్రంతో సంప్రదింపులు

### వరద ముంపు ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి.

ఖమ్మం,సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: మున్నేరు వరద బాధితులకు భారతీయ జనతా పార్టీ తమ వంతు సహాయంగా ముంపు ప్రాంతాలలో భోజనం దుస్తులు పంపిణీ చేశామని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రావు పేర్కొన్నారు గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గల సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్నేరు ఉపద్రవం గత 100 సంవత్సరాలలో లేనంతగా వరదలు సంభవించాయని దీంతో ప్రాంత ప్రజలు నిరాశ్రయులయ్యారన్నారు. వరద బాధితులకు బిజెపి పార్టీ తరఫున తోచినంత సహాయం చేశామని అన్నారు. వరదలు వచ్చిన కొద్ది సమయం లోనే బాధితులకు సహాయాన్ని అందించామని, రాజీవ్ గృహకల్ప , మోతి నగర్ బొక్కల గడ్డ వెంకటేశ్వర్ నగర్ , ప్రకాష్ నగర్ వంటి ప్రాంతాలలో కనీసం పునరావాస కేంద్రాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని అన్నారు. మున్నేరు వరద బాధితుల ప్రాంత ప్రజలకు ఎంతమందికి ప్రభుత్వం ఆసరాగా నిలిచిందో లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాలలో ఇలాగా ఉంటే గ్రామీణ ప్రాంతం తండాలను పట్టించుకోలేదని ఆరోపించారు. కరుణగిరి ప్రాంతంలో పెద్ద గుట్ట ఉండేదని అక్కడ రాజీవ్ గృహాలను నిర్మించడానికి గుట్టలను తొలగించారని, దీంతో అక్కడ నివసించే వారికి రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. మున్నేరు వరదలు గురించి కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఖమ్మం వస్తున్నారని వరదల గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామని పేర్కొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా



సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు వరదలు వచ్చిన వెంటనే రాజకీయాలకు అతీతంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఫోన్ చేసి వరద పరిస్థితి తెలుసుకున్నారని ,ప్రధాని మోడీ, హోంమంత్రులు సీ.ఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి రాష్ట్రాన్నీ అన్ని విధాలుగా సాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు .నేడు కేంద్ర నాయకులు జిల్లాలో పర్యటిస్తారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఖమ్మం చేరుకుంటారని ముంపు ప్రాంతాలలో పర్యటిస్తారని తెలిపారు బిజెపి రాష్ట్రానికి ఏమి చేయలేదని విమర్శ చేస్తున్నారని కేంద్రం రాష్ట్రానికి ముందుగానే 1300 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. బిజెపి నాయకులు కార్యకర్తలు సాయం చేసే గుణం ఉన్నవారని ముంపు ప్రాంతాల ప్రజలకు అన్ని విధాలుగా సహాయం అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ....పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, దొంగల సత్యనారాయణ, శ్యామ్ రాథోడ్, నున్నా రవి, నెల్లూరి కోటేశ్వరరావు,చవ కిరణ్, రవి రాథోడ్, దుద్దుకురి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండా వరద బాధితులకు అన్నదానం

### మానవత్వం చాటుకున్న

### రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏట్యూరి ఉపేందర్

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి : నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు వరద ప్రవాహం ఉప్పొంగడం వలన మండలంలోని రాకాసి తండా పూర్తిగా కొట్టుకపోవటంతో పరిసర ప్రాంతాలు మొత్తం మునిగిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రాకాసి తండా ప్రజలకు నేనున్నానంటూ అన్నదానం, నీళ్ల దానం చేసి ప్రజలను ఆదుకున్నారు, రాకాసి తండా ప్రజలకు బుధవారం కేశవాపురం గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏట్యూరి ఉపేందర్ స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో సుమారు మూడు వందల మందికి అన్నం తయారుచేసి, నీళ్ల బాటిల్లు ఏర్పాటు చేసి స్వయంగా ఆ పరిసర ప్రాంతాల ప్రజల్లోకి వెళ్లి పంచి పెట్టడం జరిగినది, అందుకు స్పందించిన రాకాసి తండా ప్రాంత ప్రజలు ఏట్యూరి ఉపేందర్ కు కృతజ్ఞతలు తెలిపినారు, గత నాలుగు రోజులుగా ఇబ్బంది పడుతున్న అక్కడివారికి కేశవాపురం




గ్రామానికి చెందిన రియల్ స్టేట్ వ్యాపారి ఈట్యూరి ఉపేందర్ 300 మందికి రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అనూష, ఏట్యూరి వంశీ, ఏట్యూరి వెంకటేశ్వర్లు, చామకూరి శరత్, బెజనబోయిన ఉపేందర్, జక్కుల వీరన్న, వీరెల్లి నవీన్, కోతుల మల్సూర్, గంగుల వెంకటేశ్వర్లు, దొడ్డ కోటయ్య, వేల్పుల సుశీల పాల్గొన్నారు.

# నష్ట పరిహారాన్ని అంచనా వేస్తున్న అధికారులు



ఖమ్మం, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: ముంపు బాధితులకు సహాయ చర్యలను రాష్ట్ర ఎస్బిఎం డైరెక్టర్ సురేష్ బాబు గురువారం పరిశీలించారు. ఎస్బిఎం డైరెక్టర్ ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్ప కాలని, వాల్యా తాండ, కాచిరాజుగూడెం, కస్నా తాండ, తనగంపాడు, నాయుడుపేట, జలగంనగర్, పెద్దతాండ, కేబీఆర్ నగర్ లలో పర్యటించారు. బాధితుల ఇంటింటికి తిరిగి నష్ట వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందిన సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. బియ్యం, నిత్యావసర వస్తువులు, ఇతరత్రా సహాయం అందినది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# పోషకాహారంతోనే పిల్లల్లో శామ్, మామ్ సమస్య నివారణ

### సూపర్వైజర్ సంధ్యారాణి.




కల్లూరు సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి): మంచి పోషక విలువలు కలి గిన ఆహారాన్ని అందించడం ద్వారా పిల్లలలో సామ్ ,మామ్ సమస్యను నివారించవచ్చని ఐసిడిఎస్ కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సం ధ్యారాణి అన్నారు. కల్లూరు 11 అంగన్వాడి కేంద్రం పరిధిలో అంగ న్వాడి టీచర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం గృహ సందర్శన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సూపర్వైజర్ సంధ్యారాణి మాట్లా డుతూ పోషకాహార లోపం వలన పిల్లలు ఎత్తుకు తగ్గ ,బరువు లేకపో వడం సామ్, మామ్ సమస్యగా గుర్తిస్తామని , నివారించడానికి అంగ న్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం ప్లస్ అందిస్తామన్నారు. పి హెచ్ సి డాక్టర్ల పర్యవేక్షణలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి అవస రమైన మందులతో పాటు,తగు సూచనలు సలహాలు ఇస్తామన్నారు.

# భావితరాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే..

### యూనివర్సల్ కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్




తల్లాడ, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్): భావిభారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని యూనివర్సల్ కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్ పేర్కొన్నారు. గురువారంఅ విద్యాలయంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లోని ఉత్తమ ఉపాధ్యాయులకు, శాలువాలతో బహుకరించి షీల్డ్ లు అందజేశారు. మనిషా, రమాదేవి, వెంకటమ్మను ఎంపిక చేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యాకోబ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మోహన్, రమేష్, అరుణ, నాగమణి,సమత, సిరి బీజాంబి, కృష్ణవేణి, రోహిణి, శ్రావణి, లావణ్య, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషకాహార మాసోత్సవాలు





కల్లూరు సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి): కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని జిడిపి పల్లి అంగన్వాడి సెంటర్, వాచ్య నాయక్ తండ అంగన్వాడి కేంద్రం నందు పోషకాహార మాసోత్సవాలు గురువారం సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. తల్లులకు పౌష్టికాహారం గురించి ఎనిమియా,కిశోర బాలికలకు జాగ్రత్తలు టి హెచ్ ఆర్ పంపిణీ గురించి తెలియజేయడం జరిగింది. బరువు తక్కువ వాళ్ళని పిహెచ్సికి రిఫర్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రత్న పాల్గొని తల్లులకు పిల్లలకు పౌష్టికాహారం తక్కువ కేలరీలతో ఎక్కువ పోషకాలు వచ్చే ఆహారం గురించి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తల్లులు మరియు సూపర్వైజర్ చంద్రుపట్ల సెక్టార్ సుజాత,టీచర్స్ రాధ,కృష్ణవేణి పిల్లలు పాల్గొన్నారు.

## ముర్వా జన్మదిన వేడుకలు విజయవంతం చేయండి.





సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు శుక్రవారం జరిగే జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని వారి అనుచరులు, సదాశివుని పాలెం కు చెందిన మాజీ ఆత్మ డైరెక్టర్ వినుకొండ వెంకటరామయ్య, కాల్నేని రాజేష్ లు పిలుపునిచ్చారు. ఆయన జన్మదినము సందర్భంగా ఉదయం 07:30 గంటలకు కొత్త బస్టాండ్ మెయిన్ రోడ్ లో కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టినామని, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, మువ్వా అనుచరులు హాజరై ,విజయవంతం చేయాలని వారు కోరారు.

# పూర్తికావచ్చిన శానిటేషన్ పనులు





ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య రామన్నపేట బొక్కల గడ్డ మంచి కంటి నగర్ లో జరుగుతున్న శానిటేషన్ పనులను ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ పరిశీలించారు శానిటేషన్ పనులు దాదాపుగా 85% పూర్తికాగా మిగతా పనులను కూడా త్వరితన పూర్తి చేయాలని అధికారులు ఆదేశించడం జరిగినది శానిటేషన్ చేసిన తర్వాత బ్లీచింగ్ చల్లి దోమలు రాకుండా యాంటీ లార్వాని కూడా పిచికారి చేయాలని అన్నారు. ఎవరికైనా జరాలు ఏమైనా వ్యాధులు వచ్చాయి అనేది తెలుసుకోవడం కోసం ప్రతి డివిజన్లో మెడికల్ క్యాంపు ని ప్రతిరోజు ఉంచాలని ప్రతి ఒక్కరికి చెక్ చేయాలని చెప్పారు రియాప్టేషన్ సెంటర్స్ కి వెళ్లి అక్కడ భోజనాలు ఎవరికి ఇబ్బంది రాకుండా చూడాలని చెప్పడం జరిగినది భోజనాలు కి ఎంతమంది వస్తే అంతమందికి పెట్టాల్సిందేనని ఎవరు భోజనం లేదని వేను తిరగవద్దని అధికారులకు చెప్పారు.

**రిహాబిలిటేషన్ సెంటర్లో బాధితులు**

దంసాలాపురం 1200
ఉమెన్స్ కాలేజ్ 6000
రామన్నపేట 1300

మందికి భోజన ఏర్పాట్లు వసతి ఏర్పాట్లు ను కల్పించడం జరిగిందన్నారు.శానిటేషన్ కోసం ఉపయోగిస్తున్న జెసిబిలని అన్నిటిని శుభ్రపరిచే వరకు మొత్తం జెసిబిల్ని వాడాల్సిందేనని ఆటోలు మున్సిపల్ ట్రాక్టర్స్ గ్రామపంచాయతీ నుంచి వచ్చిన ట్రాక్టర్స్ ని మున్సిపల్ ట్రాక్టర్స్ ని ఎంగేజ్ చేసుకున్న ట్రాక్టర్స్ మొత్తాన్ని శుభ్రపరిచే దాకా ఉపయోగించు కోవాలని అన్నారు.అన్నిటిని నిరంతరం పనిచేసేలా పర్యవేక్షిస్తూ ఎవరికి ఇబ్బంది రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా సర్వే పూర్తి చేయాలని ఎవరైనా ఇంట్లో లేకుండా ఉన్నచో ఆ ఇంటికి మళ్ళీ వెళ్లి చూసే సర్వే చేయాలని ఒక ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉంటున్నాయో అన్ని కుటుంబాలను నీ నమోదు చేయాలని అధికారులకు చెప్పడం జరిగింది ఎవరు మా ఇంటికి వచ్చి సర్వే చేయలేదని చెప్పొద్దని అధికారులకు గట్టిగా చెప్పడం జరిగిన అందరికీ నిత్యవసర సరుకులు మరియు దుస్తులు అందేలా చూడాలని ఎవరికీ అందలేదు అనే ఇది రాకుండా ప్రతి ఇంటికి స్వయంగా అధికారులే వెళ్లి ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉంటే అన్ని కుటుంబాలకు పంపిణీ చేయాలని ఎవరికి అంద లేదనకుండా చూసుకోవాలని అన్నారు.

## వరద బాధిత ఫోటో వీడియో గ్రాఫర్ కుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సహాయం





ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: ఖమ్మం నగరం చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మున్నేరు వరద ఖమ్మం చుట్టూ పక్కల కాలనీలకు రావడం వలన చాలా మంది నిరాశ్రయులు అయ్యారు. వారిలో ఖమ్మం ఫోటో గ్రాఫర్ కుటుంబాలు చాలా ఉన్నాయి.ఖమ్మం ఫోటోగ్రఫీ యూనియన్ నాయకులు వారిని పరామర్శించి వారిలో 26 మందిని తీవ్ర నష్టానికి గురి అయిన బాధితులుగా గుర్తించి వారికి తక్షణ సహాయం చేసారు.జిల్లా యూనియన్ ఫండ్, రాష్ట్ర యూనియన్ ఫండ్, ఖమ్మం ఫోటో గ్రాఫర్స్ విరాళాలు,రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మండలాల, జిల్లా నుండి ఫోటోగ్రాఫర్స్ విరాళాలు, ఎల్ఈడి ఓనర్స్ అసోసియేషన్స్ విరాళాలు,ఇతర దాతల నుండి సేకరించిన మొత్తం విరాళాలు సుమారు పది లక్షలు ఇవ్వడం జరిగింది. ఇందులో తక్షణ సహాయం గా 26 మందికి ప్రతీ ఒక కుటుంబానికి 35,000/- రూపాయల నగదు,3000/- విలువ గల సరుకులు ఇవ్వడం జరిగింది.జిల్లా అధ్యక్షులు నాగరాజు దేవర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం స్థానిక జూబ్లీక్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమం లో ,రాష్ట్ర కార్యదర్శులు మారగని వెంకట్ , కన్నె గుండ్ల అశోక్, జిల్లా కోశాధికారి ఆర్ కె బాబాయ్, ఖమ్మం పట్టణ అధ్యక్షులు కమఠం రఘు, సెక్రెటరీ ఖాజబాబా , కోశాధికారి నీరుడు తిరుపతి రావు ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ రంజిత్ , రూరల్ మండలం అధ్యక్షులు మల్లెల వీరన్న, ఖమ్మం టౌన్ కమిటీ సభ్యులు పవన్, అఖిల్, మీరా, ఖమ్మం టౌన్ మాజీ అధ్యక్షులు బండారు శేషగిరి, ఎల్ ఈ డి ఓనర్స్ గణేష్ , సైదులు, రూరల్ గౌస్ .రవి . సంగయ్య తల్లాడ అధ్యక్షులు చెర్రీ ప్రసాద్ .రఘునాథ పాలెం బాలాజీ నాయక్. యసీన్ సీనియర్ ఫోటోగ్రాఫర్స్ గురువా రెడ్డి , ఒమేగా శ్రీకాంత్, గౌస్, సినిమాటిక్ తిరు, కొండ నరేష్, ఇతర ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు. సహాయం పొందిన 26 కుటుంబాలు ఆపద కాలంలో వారిని ఆదుకున్నందుకు గాను ఫోటోగ్రాఫి యూనియన్ కూ, ప్రతీ ఫోటో గ్రాఫర్ కు, ఇతర దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# హెచ్ డి ఎఫ్ సి లైఫ్ ఇన్సూరెన్స్ వరద బాధితులకు వితరణ









ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి. ఖమ్మంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మున్నేరు ఉధృతంగా ప్రవహించి ఖమ్మంలోని అనేక కాలనీలను వరదతో ముంచెత్తిన విషయం విధితమే, ఈ వరద కారణంగా మున్నేరు పరివాహక ప్రాంతం లోని కాలనీల ప్రజల గృహాలు, గృహోపకరణాలు అన్ని నీట మునిగి తినడానికి తిండి, త్రాగడానికి నీరు కూడా లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. వరద బారిన పడి ఇబ్బంది పడుతున్న వరద బాధితులకు తమ వంతు సహాయంగా హెచ్ డి ఎఫ్ సి లైఫ్ ఇన్సూరెన్స్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అనూష ఖమ్మం ఆధ్వర్యంలో వారి బృందం చే బాధితులకు దుప్పట్లు, టవల్స్ మరియు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ ఇలాంటి విపత్తు రావడం ఎంతో బాధాకరమని బాధిత కుటుంబాలకు ఎంత సహాయం చేసినా చాలా తక్కువేనని కావున తమ వంతు ఎంతో కొంత సాయం అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ యాజమాన్యాలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కలీం, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అనూష, కోడుమూరు ఉపేందర్ రావు, కొమ్మాకుల సీతారాములు, సండా వెంకటేశ్వర్లు, సిద్ధి పరిమల, జవ్వాజి వీరాంజనేయులు, లింగం నాగిరెడ్డి, చిన్నమ శెట్టి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా, సెప్టెంబర్ 05 ( ప్రజా జ్యోతి ): వైరా నియోజకవర్గ వైరా మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ 55 చెక్కులు 17 లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఈ యొక్క లబ్ధిదారులు వారి యొక్క ఆర్థిక అసలు వాటిని ఉపయోగించుకోవాలని కోరినారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ వారి అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రభుత్వం నడుచుకుంటుందని ఇది ప్రజా ప్రభుత్వాన్ని అన్నారు. అదేవిధంగా కారేపల్లి, సింగరేణి మండలం లో చీమలపాడు గ్రామంలో గత ప్రభుత్వం ఆనాటి ఎమ్మెల్యే ఎంపీ పర్యటనలో బాణాసంచా కాల్చి అది ప్రమాదానికి దారి తీస్తే అనేకమంది మరణించడం జరిగింది క్షతగాత్రులుగా మారడం జరిగింది. ఆ ఘటనపై అప్పటి ముఖ్యమంత్రిగాని మంత్రులు గాని స్పందించలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా ప్రభుత్వంలో వరద ప్రవాహానికి కొట్టుకుపోయి మరణించిన వారిని పరామర్శించడానికి స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పర్యటించి నివాళులర్పించడం జరిగింది. అదేవిధంగా మరణించిన వారికి ఎక్స్గ్రేషియా కింద 5 లక్షలు చొప్పున చెక్కును అందించడం జరిగింది. వారికి నివాసగృహం ఇంద్రమ్మ ఇల్లుని మంజూరు చేయటం జరిగింది. అక్కడ యువ శాస్త్రవేత్తని కోల్పోయామని వాళ్లు మరణించిన దగ్గర్నుంచి వారి గ్రామానికి ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఆ గ్రామానికి వెళ్లడం జరిగింది. వారి చిత్రపటాలకు నివాళు లర్పించి ఎక్స్గ్రేషియా ప్రకటించడం జరిగిందిజరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, పాలేటి నరసింహారావు, రాంపూడి రోశయ్య, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మమ్మీ అశోక్, బోళ్ళ గంగారావు, కొప్పురావూరి శబరినాథ్, ధర్నా రాజశేఖర్, పల్లపు కొండలు, చప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల శ్రీను, కర్నాటి హనుమంతరావు, కన్నగంటి హుస్సేన్, కోసూరి శ్రీను, వెంపటి రంగారావు, కోస్తాల మాజీ సర్పంచ్ జయరాజు, తేళ్లూరి వీరయ్య, వాంకుడోత్ బిక్కా, తేజావత్ బాలమ్మ, వైరా తాసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాయంతో పాటు మా సాయం

-మొదటిపేజీ తరువాయి

కలియతిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరద ముంపు బాధితులకు శుక్రవారం సాయంత్రం కల్లా రూ.10వేల వారి అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఇంటికి వరద సాయం అందజేస్తామని బాధితులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కట్టు బట్టలతో సహా అనేక కుటుంబాలు నష్టపోయాయన్నారు. మహిళలకు రెండు చీరలు, పురుషులకు రెండు లుంగీలతో పాటు రెండు టీ షర్ట్ లను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సర్వేపల్లి జయంతి




వైరా, సెప్టెంబర్ 05 ( ప్రజా జ్యోతి ): స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యాపక వృత్తితో ప్రారంభించి దేశంలో అత్యున్నత పదవులు అయినా ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా దేశానికి అనేక సేవలందించారని ఆయన సేవలు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న ఇవ్వటం జరిగిందని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి జీవిత విశేషాలు అనుసరిస్తూ సమాజ నిర్మాణం కోసం నిరంతరం విద్యార్థులు శ్రమించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లింగారావు, అధ్యాపకులు వేణు, మజీద్, నరేంద్ర,చైతన్య, నాగలక్ష్మి రాము, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యా సంస్థల కరస్పాండెంట్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.

## ఐద్వా సేకరించిన వస్తువులు బివికె ట్రస్టుకు అందజేత



వైరా, సెప్టెంబర్ 05 ( ప్రజా జ్యోతి ): అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం మున్నేరు వరద బాధితుల సహాయార్థం సేకరించిన బట్టలు, బియ్యం, బిస్కెట్లు తదితర నిత్యావసర వస్తువులను గురువారం వరద బాధితులకు పంపిణీ చేయడానికి ఖమ్మం బివికె ట్రస్టు వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వలన వచ్చిన మున్నేరు వరదలకు సర్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు సహాయం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, పారుపల్లి ఝాన్సీ, వసుంధర, మాదినేని లక్ష్మి, పత్తిపాక సులోచన, ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బాధితులకు హరీష్ రావు సరుకుల పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం పై దుమ్మూ ఎత్తి పోశారనీ హరీష్ రావు అన్నారు. సీఎం తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరు ప్రజలే కవితకి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. మాకు వస్తున్న స్పందన ను చూసి ఓర్వలేకనే దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బాధితులకు అన్నం, నీళ్ల ఇవ్వలేక పోయారు.

ఇండ్లు నీళ్లలో మునిగి పోయిన వారికి రెండు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు